05ATP27_05ATP27.qxd 13-09-2023 PM 10:35 Page 1



# గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి
## - జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

**పుట్టపర్తి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

వినాయకచవితి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన తెలియజేస్తూ, శాంతి భద్రతల దృష్ట్యా ఈ నెల 18వ తేదిన వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలో విగ్రహాలను ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీలను 5 అంతకంటే ఎక్కువ మంది ఏర్పాటు చేసుకొని, వారు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌లలో పోలీసు వారి అనుమతి పొందాలని, ముందుగా ప్రైవేటు స్థలమైన సదరు స్థలం యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైన పంచాయతీ లేదా మున్సిపాలిటీ వారి అనుమతి, చుట్టు ప్రక్కల నివశించే వారిసమ్మతి కూడాపొందాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్ శాఖ అనుమతి, పందిళ్ళ వద్ద ఇసుక, నీళ్ళు తదితర ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, దీపారధన వల్ల అగ్నిప్రమాదాలు జరగకుండా చూడాలని, విద్యుత్‌వైర్లు, కాంతివంతమైన లైట్ల వినియోగం, ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కలగకుండా జాగ్రత్తలు పాటించాలని, విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవ నిర్వహించే రోజు పాల్గొని వారి


ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

సంఖ్య, నిమజ్జన ప్రదేశం, విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహనాల వివరాలు స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను ఉపయోగించాలని, రాత్రి 10 నుండి ఉదయం 6 గంటల వరకు ఎట్టిపరిస్థితుల్లోను ఉపయోగించరాదన్నారు. భద్రత కోరకు ఉత్సవ కమిటీ వారు జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రి సమయంలో పందిళ్ళు, మండపాలలో డబ్బులు, బంగారం లాంటి ఇతర విలువైన వస్తువులు ఉంచరాదన్నారు. పందిళ్ళు రోడ్లపై ఉండరాదని, రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగరాదని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, ఎక్కడా కూడా కులాలు, మతాలకు వ్యతిరేకంగా, రెచ్చగొట్టేవిధంగా నినాదాలు చేయరాదని, నిమజ్జన ఊరేగించే సమయంలో మద్యపానం, మత్తుపదార్థాలు వాడిన వారు ఆ ప్రాంతంలో లేకుండా చూసే బాధ్యత కమిటీ వారిదేఅన్నారు. నిమజ్జనానికి చిన్న పిల్లలను తీసుకువెళ్ళరాదని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీ సభ్యులే పూర్తీ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగానియమ నిబంధనలు సూచిచడం జరిగిందని, జిల్లాలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవడంతో పాటు, అవాంఛనీయ సంఘటనలకు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కావున విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులే తగిన భద్రతా ఏర్పాట్లు చూసుకోవాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉంటే ముందస్తుగా పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పి సూచించారు. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించాలని ఎస్పి కోరారు.

# చంద్రబాబు త్వరలో విడుదల కావాలని పల్లె ప్రత్యేక పూజలు



సత్యమ్మదేవాలయం వద్ద కొబ్బరికాయలు కొడుతున్న పల్లె, తెదేపా నాయకులు

**పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్వరగా జైలు నుండి విడుదల కావాలని కోరుతూ పుట్టపర్తి పట్టణంలోని సత్యమ్మ దేవాలయంలో మాజీ మంత్రి, తెదేపా పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్న ఆయన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు నిప్పులాంటి మనిషని, ఆయన తప్పు చేయలేదన్నారు. లోకేష్ పాదయాత్ర, చంద్రబాబు నాయుడుకు సభలలో వస్తున్న జనాదరణ చూసి జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని, ప్రజా క్షేత్రంలో ఎదుర్కొనే ధైర్యం జగన్‌కు లేవన్నారు. 16 నెలలు జైల్లో ఆయన గడిపాడు కనుక చంద్రబాబును కూడా ఎలాగైనా జైలుకు పంపించాలని కుట్రపూరితంగా జైలుకు పంపించాడని మండిపడ్డారు. కడిగిన ముత్యంలా చంద్రబాబు జైలు నుండి బయటకు వస్తారనివచ్చే ఎన్నికల్లో టిడిపికి ఘనవిజయం అందించి వైసికి ప్రజలే బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు తిరిగి ముఖ్యమం త్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, సురేష్‌నాయుడు, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్, ఉమాపతి యాదవ్, మహమ్మద్ రఫి, జయప్రకాష్, కిలారి శ్రీనాథ్, సిబిఎన్ ఆర్మీ రమేష్, మాల మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# స్లమ్ కాలనీ ప్రజలకు ఎమ్మెల్యే గణేష్‌చే హక్కు పత్రాల పంపిణీ


కంప్లీలో స్లమ్ కాలనీ ప్రజలకు ఇళ్ల హక్కు పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్

**బళ్లారి, సెప్టెంబర్13, ప్రభాతవార్త ;**

జిల్లాలోని కంప్లీ పట్టణంలోని 5వ వార్డు ఇందిరానగర్‌లో మురికివాడ ప్రాంతం నివాసులకు బుధవారంనాడు స్థానిక ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్ హక్కు పత్రాలు పంపిణీ చేశారు. కర్ణాటక మురికివాడల అభివృద్ధి మండలి, వసతిశాఖల సంయుక్తాధ్వర్యంలో స్లమ్‌ప్రాంతవాసులకు పక్కా ఇళ్ల పట్టాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా నివసిస్తున్న ప్రజలకు ఇళ్లకు సంబంధించి పట్టాలు ఉండలేదని, దీంతో ప్రభుత్వపు సౌలభ్యాల నుంచి దూరంగా ఉండిపోయారని, ఇప్పుడు ఆ సమస్య తీరినట్లేనని, సుమారు 128 మంది లబ్ధిదారులకు హక్కు పత్రాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కంప్లీ పురసభ సభ్యురాలు సుమా రాఘవేంద్ర మురికివాడప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. అందరికీ నీడ కల్పించేందుకు పట్టాలు పంపిణీ చేసి ఇళ్లు నిర్మించే కార్యాన్ని నియోజకవర్గంలో చేపడుతున్నట్లు తెలిపిన ఎమ్మెల్యే గణేష్, అనేక అభివృద్ధి కార్యాలు త్వరలోనే ప్రారంభమవుతాయని, కంప్లీ క్షేత్రం ప్రజల ఆశీర్వాదంతో రెండోసారి తాను ఎమ్మెల్యేగా గెలుపొందినట్లు చెప్పారు. మీ అభిమానానికి నేను రుణపడి ఉంటానని, ప్రామాణికంగా శ్రమిస్తామని చెప్పారు. సుమా రాఘవేంద్ర మాట్లాడుతూ వార్డు సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు, సీసీ రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ, అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణం, తాగునీటి వ్యవస్థ వార్డులో కనీస సౌలభ్యాల ఏర్పాటు తదితర కార్యాలు చేపడుతున్నట్లు, ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంలో కంప్లీ పురసభ ముఖ్య అధికారి దుర్గన్న, కౌన్సిలర్లు కె.ఎస్.చాంద్‌బాషా, పి.మౌలా, నాయకులు కె.మనోహర్, సత్యప్ప, శ్రీనివాస్, కొట్టాల్ సుధాకర్, సురేష్, ప్రసాద్, డిష్‌గోపాల్, యల్లప్ప, వీరభద్రప్ప, వెంకటేష్, ఆటో రాఘవేంద్ర, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పండుగలా నూతన పింఛన్ల పంపిణీ
### -ఆమిద్యాలలో 51, రేణిమాకులపల్లిలో 16 నూతన పింఛన్లు


ఆమిద్యాలలో పింఛన్లు పంపిణీ చేస్తున్న వైసీపీ నాయకులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

నూతన సామాజిక భద్రత పింఛన్ల (వైఎస్సార్ పెన్షన్ కానుక) పంపిణీ కార్యక్రమం బుధవారం మండల వ్యాప్తంగా పండుగలా కొనసాగింది. ఆమిద్యాల గ్రామంలో సర్పంచ్ శ్రీరాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, అగ్రి అడ్వైజరీ బోర్డు మండల ఛైర్మెన్ వెంకటేష్, వైసీపీ నాయకుడు మల్లప్ప ముఖ్య అతిధులుగా హాజరై 51 మంది లబ్దిదారులకు పింఛన్ మోత్తాలను పంపిణీ చేశారు. అంతకు ముందు పింఛన్ లబ్దిదారులు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. రేణిమాకులపల్లి గ్రామంలో సర్పంచ్ బోయ రామాంజినేయులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 16 మంది లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హనుమప్ప, మాజీ సర్పంచ్ వీరభద్రప్ప తదితరులు పాల్గొనగా లబ్దిదారులు సర్పంచ్ తదితరులను ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు, నాయకులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హతున్న అందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు.

# గణేష్ మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి..!
### -ఉత్సవ కమిటీలు నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలి
### -విలేఖరుల సమావేశంలో ఉరవకొండ యుపీఎస్ సీఐ వి.హరినాథ్


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న యుపీఎస్ సీఐ వి.హరినాథ్

**ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

ఈనెల 18వ తేదీ నుండి ప్రారంభమయ్యే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విగ్రహాలను కొలువుదీర్చడానికై మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ వి.హరినాథ్ సూచించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడారు. సీఐ వి.హరినాథ్ మాట్లాడుతూ ప్రతి వినాయక మండపాలవద్ద కచ్చితంగా నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలన్నారు. విగ్రహం సైజు, బరువు, ఉత్సవం ఎన్ని రోజులు నిర్వహిస్తారు అనే అంశాలను అనుమతి పత్రంలో పొందుపర్చాలన్నారు. నిమజ్జనం చేసే తేదీ, కమిటీ సభ్యుల వివరాలను ముందుగానే తెలియజేయాలని, దీపారాధనలో, విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదాలు జరుగకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డీజే సౌండ్లు పెట్టి ప్రజలను ఇబ్బంది కలిగించరాదన్న సీఐ బాక్స్ టైపు స్పీకర్లు మాత్రమే వినియోగించాలని సూచించారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని, కమిటీ సభ్యులు రాత్రి సమయంలో మండపంవద్ద కాపలాగా ఉండాలన్నారు. మండపాల ప్రదేశంవద్ద ట్రాఫిక్ అంతరాయం కలిగించకూడదని, విగ్రహాల దగ్గర వాహనాలు పార్కింగ్ చేయరాదన్నారు. ఊరేగింపుల సమయంలో అశ్లీల పాటలు, నృత్యాలు చేసినా, మందుగుండు సామాగ్రి కాల్చినా చర్యలు తప్పవన్నారు. వినాయక నిమజ్జన ఊరేగింపు ప్రారంభించి నిర్ధేశించిన సమయంలో పూర్తీ చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలన్నారు. రెవిన్యూ, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అధికారులతో అనుమతి తీసుకోవాలని సీఐ వి.హరినాథ్ సూచించారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమం


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వెంకటరమణ

**తనకల్లు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంపై ఎంపిడిఓ పూల నరసింహులు, వైద్యాధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో పంఛాయతీ కార్యదర్శులకు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి,వాలంటీర్‌లకు, వైద్య సిబ్బందికి బుధవారం మండల పరిధిలోని చీకటిమానిపల్లి వద్ద ఉన్న షిరిడి సాయి ఫంక్షన్ హాల్‌లో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొక్కంటి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నూతనంగా ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా వాలంటీర్‌లు, ఏఎన్‌యంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఇతర వైద్య సిబ్బంది, ఇంటింటికి సర్వే నిర్వహించి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఈ నెల 15న సర్వే ప్రారంభమవుతుందని, అదేవిధంగా ఈ నెల 30నుండి అక్టోబర్ 30 వరకు గ్రామాలలో హెల్త్ క్యాంప్‌లు నిర్వహించనున్నామని తెలిపారు. ప్రతి విలేజ్ హెల్త్ క్లీనిక్ పరిధిలోని ఒక గ్రామంలో హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తామన్నారు. ఈ హెల్త్ కార్యంప్‌లు ఇద్దరు సివిల్ సర్జన్‌లతో పాటు స్పెషలిస్ట్ వైద్యులు ఉంటారని తెలిపారు. అందేవిధంగా హెల్త్ క్యాంప్‌లో ఏఎన్‌యంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశ్వ వర్కర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారన్నారు. ఈ హెల్త్ క్యాంప్‌లో రోగులకు వైద్య పరీక్షలు, చికిత్సలు, నిర్వహించి మందులు ఉచితంగా అందజేసా_మని తెలిపారు. ఇంటింటికి సర్వే వల్ల ఈ నెల 15 నుండి వాలంటీర్‌లు ఇంటింటికి వెళ్ళి ఎవరు అనారోగ్యంతో ఉన్నారని గుర్తిస్తారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ బ్రోఛర్లను వాలంటీర్ ఇంటింటికి అందజేస్తారు. అనంతరం ఏఎన్‌యంలు ఇతర వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్ళి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకుంటారని ఆయన తెలిపారు. ఎవరికైతే తదుపరి డాక్టర్ కన్సల్టేషన్ అవసరం అవుతుందో వారికి హెల్త్ క్యాంప్ రోజున డాక్టర్ వద్దకు తీసుకెళ్తారు. అదేవిధంగా అనార్యోంతో బాధపడుతున్న వారిని యాప్‌లో నమోదు చేసి హెల్త్ క్యాంప్‌కు తీసుకెళ్తారు.

**హెల్త్ క్యాంప్‌లో చికిత్సలు :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయనున్న హెల్త్ క్యాంప్‌లో గర్భవతులు, బాలింతలు, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పసిపిల్లలకు ప్రత్యేక చికిత్సలు నిర్వహిస్తారు. హెల్త్‌క్యాంప్‌లు దీర్ఘకాలిక జబ్బులు అయిన బిపి,షుగర్, క్షయ,కుష్టు,క్యాన్సర్, మూత్రపిండాల వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య చికిత్సలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారని తెలిపారు. అదేవిధంగా ఎవరికైన తదుపరి వైద్య చికిత్సలు కోసం ఆరోగ్య శ్రీ ద్వారా ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేయడం జరుగుతుంది. అనంతరం ఎంపిడిఓ పూల నరసింహులు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపిడిఓ, తహసిల్దార్‌ల ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడటం జరుగుతుంది. టిమ్ 1లో ఎంపిడిఓ, డిప్యూటి తహసిల్దార్, కార్యాలయ అసిస్టెంట్‌లు ఉంటారు. అదేవిధంగా టీమ్ 2లో తహసిల్దార్, ఈఓపిఆర్‌డి, కార్యాలయ అసిస్టెంట్ ఉంటారు. వీరందరూ హెల్త్ క్యాంప్‌లు నిర్వహణ బాధ్యతలు చేపట్టి వైద్య సిబ్బంది అదేవిధంగా రోగులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేపడతారని తెలిపారు.

# ఆరోగ్యసేవలు అందరి ఇళ్ల ముంగిటకు చేర్చాలి
### - ఆయుష్మాన్‌భవ యోజన సేవల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప మేయర్ జానకి




ఆయుష్మాన్‌భవ యోజన కింద దేశవ్యాప్తంగా జరిగిన కార్యక్రమాన్ని బళ్లారిలో జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఉప మేయర్ జానకి

**బళ్లారి, సెప్టెంబర్13, ప్రభాతవార్త ;**

నగరంలోని జిల్లా ఆస్పత్రి ఆవరణలోని డీఎన్‌బీ హాలులో జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల సంయుక్తాధ్వర్యంలో ఆరోగ్య సురక్ష యోజనల అమలుకై ఆయుష్మాన్ భవ యోజన జిల్లాస్థాయి కార్యక్రమం ఏర్పరచగా, బళ్లారి మహానగరపాలికె ఉపమేయర్ జానకి ప్రారంభించారు. వర్చువల్ విధానం ద్వారా దేశవ్యాప్తంగా ఆయుష్మాన్‌భవ అభియాన్‌కు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము శ్రీకారం చుట్టారు. అందరికీ ఆరోగ్యం ముఖ్యమైనది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్య రక్షణకు వివిధ యోజనలు జారీలోకి తీసుకొచ్చిందని, ఆరోగ్యసేవలు ప్రతి నిరుపేద కుటుంబానికి, సామాన్యుల ఇళ్ల ముంగిటకు చేర్చాలని పిలుపుని చ్చారు. ఆయుష్మాన్‌భవ యోజన కింద వివిధ రోగాలకు వైద్య చికిత్సలు ఉచితంగా కార్పొరేట్ ఆస్పత్రుల్లో పొందేందుకు వీలుగా ఆయుష్మాన్‌కార్డుల పంపిణీ, ఆయుష్మాన్ మేళా, ఆయుష్మాన్ సభ, సేవాపక్వాడ్ ఆరోగ్య కార్యక్రమాల జాగృతి, స్వచ్ఛతా అభియాన్, అవయవాల దాన జాగృతి, రక్తదానం శిబిరాల ఏర్పాటులాంటివి జరుగుతాయని, వీటన్నింటినీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఎప్పటికప్పుడు ఇళ్లకు వద్దకు వచ్చే ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖకు సంబంధించిన వైద్య సిబ్బందికి సహకరించి తమకు వచ్చిన జబ్బుల గురించి తెలియజెప్పాలని, పేర్లను నమోదు చేయించి ఆరోగ్య కార్డులు పొందాలని, భవిష్యత్‌లో హృద్రోగ వ్యాధులు, కేన్సర్, కిడ్నీ వైఫల్యం తదితర రోగాలకు డబ్బు ఖర్చు పెట్టకుండా ఉచితంగానే వైద్య సదుపాయం ఆయుష్మాన్‌భవన్ యోజన కింద పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంలో ఏడీసీ మహ్మద్‌జుబేర్, నూతన డీహెచ్ఓ వై.రమేష్‌బాబు, జిల్లా సర్వేక్షణాధికారి డా.మరియంబి, వివిధ సంఘసంస్థల అధ్యక్షులు, పదాధికారులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న డిఎంఅండ్ హెచ్ఓ డా.ఎస్.వి

**శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

పట్టణంలోని ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్.వి.కృష్ణారెడ్డి సిబ్బందికి ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యకరమైన భారత్, సామర్థ్యం గల భారత్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అవయవదానం, రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఓ తిప్పయ్య, జిల్లా మలేరియా అధికారి కె.సి.కుళ్ళాయప్ప, వైద్యాధికారులు నాగరాజు నాయక్, జోత్స్న, ఫణీంద్ర సాయి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 15న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం


ఎంపిడిఓ రామారావు

**గుడిబండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఈ నెల 15వ తేదిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుడిబండ పంచాయితీ పరిధిలోని గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరవుతున్నారని కావున అధికారులందరూ తమ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలతో హాజరవ్వాలని తెలిపారు.

# ద్విచక్రవాహనం, జేసిబీ ఢీ- యువకుడు మృతి

**తనకల్లు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొమ్మిద్ది నరసింహులు

మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌లో బుధవారం ఉదయం మండ్లిపల్లి గ్రామానికి చెందిన కొమ్మిద్ది నరసింహులు (38) తన ద్విచక్రవాహనంలో విధులకు వెళుతుండగా బాలసముద్రం క్రాస్ వైపు జేసిబి ఢీకొని అక్కడిక్కడే మృతి చెందినట్లు మృతుని బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రామ్‌భూపాల్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని విఛారణ చేయగా మృతుడు అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లెలో సంచార పశువైద్యశాల వాహనంలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విధులకు వెళ్ళడానికి ఇంటి నుండి బయలుదేరి వెళ్ళి కొక్కంటి క్రాస్‌లో ప్రమాదంలో మృతి చెందడంతో మృతుని బంధువులు, భార్య, కుటుంబ సభ్యులు, రోధిస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైరాంభూపాల్ యాదవ్ తెలిపారు.

# స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులు అర్పిద్దాం - బిజెపి

**యాడికి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**


బియ్యం, మట్టిని సేకరిస్తున్న బిజెపి నాయకులు

మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో బుధవారం బిజెపి మండల అధ్యక్షులు గంగాధర్, నాయకులు, కార యకర్తలు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అమరవీరుల స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులు అర్పిద్దామంటూ పేర్కొన్నారు. బిజెపి పిలుపు మేరకు ప్రతి ఇంటి నుండి బియ్యం, మట్టిని సేకరించి ఢిల్లీలోని స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలర్పించిన సమరయోధులు, అమరవీరుల స్థూపాలు నిర్మాణంలో ఈ మట్టిని ఉపయోగించాలని ఇదే వారికి మనము ఇచ్చే ఘనమైన నివాళి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాదు, రామకృష్ణ, రవినాథ్, చంద్ర, శివ, తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్‌కే యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా రుద్రేష్ అధికార బాధ్యతల స్వీకరణ


బళ్లారి వీఎస్‌కే యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్‌గా అధికార బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్.ఎన్. రుద్రేష్

**బళ్లారి, సెప్టెంబర్13, ప్రభాతవార్త ;**

నగరంలోని విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (వీఎస్‌కే యూనివర్సిటీ) నూతన రిజిస్ట్రార్‌గా కేఏఎస్ అధికారిగా ఉన్న ఎస్.ఎన్.రుద్రేష్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రుద్రేష్ ఇంతకుముందు బళ్లారి మహానగరపాలికె కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. తిరిగి ఆయనను బళ్లారి యూనివర్సిటి రిజిస్ట్రార్‌గా నియమించడం విశేషం. యూనివర్సిటీలో ప్రస్తుతం రిజిస్ట్రార్‌గా ఉన్న ప్రొఫెసర్ ఎస్.సి.పాటిల్ రుద్రేష్‌కు అధికార బాధ్యతలు అప్పగించారు. కాగా నూతన రిజిస్ట్రార్ రుద్రేష్‌ను యూనివర్సిటీ ప్రొఫెసర్‌లు, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అధికారులు


ఎన్ఎస్‌యుఐ నగర అధ్యక్షుడు నిశాంత్‌రెడ్డి

**అనంతపురం క్లాక్‌టవర్, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** ఓపెన్ ఇటర్మీడిట్‌లో ప్రభుత్వ అనుమతి లేని ఓరియంటల్ సర్టిఫికెట్ అని పేరుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుతున్న కోంత మంది అధికారులు దీన్ని పూర్తిగా ఖడిస్తున్న ఎన్ఎస్‌యుఐ నగర అధ్యక్షులు నిశాంత్‌రెడ్డి.ఇవాళ ఓపెన్ ఇంటర్ అని విద్యార్థులతో డబ్బులు వసులు చేసి పరీక్ష రాయించి ఇచ్చి ప్రభుత్వ అనుమతి లేని ఒక చెత్త ఓరియంటల్ పేరుతో ఒక సర్టిఫికెట్ ఇచ్చి విద్యార్థులను పంపిస్తున్న సరిస్థితి ఇవాళ విద్యార్థులు ఆ సర్టిఫికెట్ తీసుకోని కాలెజ్ అడ్మిషన్‌కు వెళ్లంటే సర్టిఫికెట్ అనుమతి లేదు అడ్మిషన్ ఇవ్వడానికి కుదరదు అని చెస్తున్న యాజమాన్యం మరి ఇవాళ విద్యార్థుల పరిస్థితి ఎమిటని ప్రశ్నిస్తున్నాం.విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడోద్దని అదికారులకు తెలియజేయడం జరిగింది.లేని పక్షంలోకాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం తరపున పెద్ద ఎత్తున విద్యార్థులతో ఆందోళన కార్యక్రమం చేపడతాం అని ఎన్ఎస్‌యుఐ నగర అధ్యక్షులు నిశాంత్ రెడ్డి తెలిపారు.

# కొనసాగుతున్న వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**

పుట్టపర్తి మాజీ సమన్వయకర్త, సిఈసి సభ్యులు డాక్టర్ కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ పోటీలు బుధవారం రెండో రోజూ కొనసాగాయి. మలకవారిపల్లి వర్సెస్ ఇనగళూరు తలపడగా తొలత బ్యాటింగ్ చేసిన ఇనగళూరు జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 136 చేయగా అనంతరం బ్యాటింగ్ చేసిన మలకవారిపల్లి జట్టు 12ఓవర్లలో కేవలం 70పరుగులు చేసి ఓటమి చెందింది. అలాగే కొండకమర్ల వణుకువారిపల్లి మధ్య జరిగిన మ్యాచ్‌లో వణుకువారిపల్లి జట్టు తొలత బ్యాటింగ్ చేసి 12 ఓవర్లలో 73 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ దిగన కొండకమర్ల జట్టు 7 ఓవర్లలో లక్ష్యాన్ని చేదించి ఘనవిజయం సాధించింది. అనంతరం గాజుకుంటపల్లి వర్సెస్ మల్లాపల్లి మధ్య జరిగిన మ్యాచ్‌లో మల్లాపల్లి జట్టు విజయం సాధించినట్లు టోర్నీ నిర్వాహకులు సామల మోహన్‌రెడ్డి, లడ్డూ బాబ్‌జాన్, శ్రీనివాసులు, జగదీష్‌లు తెలిపారు.

# వినాయక చవితి పండుగసందర్భంగా ఏర్పాట్లకు నిబంధనలు- ఎస్ఐ

**ఎస్కేయూ, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** ఈ నెల సెప్టెంబరు 18న వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించే కమిటీ వారు తప్పని సరిగా పోలీస్ స్టేషన్‌లో పోలీసు వారి అనుమతి పొందాలి.వినాయక విగ్రహ ప్రతిష్ట పందిళ్ళు,మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 10 మంది దాకా కమిటీగా ఏర్పడి వారి వివరాలు పోలీస్ స్టేషన్‌లో తెలిపి,గుర్తింపు కార్డు నకలు కాపీలు పోలీస్ వారికి చూసించి అనుమతులు తీసుకోవాలి.కావున వినాయక విగ్రహం ఏర్పాటు చేసిన నిర్వహకులే తగిన భద్రత ఏర్పాట్లు తీసుకోవాలి.ఏదైనా అవాంచనీయ సంఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగానే సంబంధింత పోలీస్ అధికారులకు తెలపాలని సూచించారు.

06ATP27_06ATP27.qxd 13-09-2023 PM 10:32 Page 1



# ప్రభుత్వ వ్యతిరేక పోరాటంలో కలసిరావాలి

**- బాబు వెంటే నేను - దీక్షలో పరిటాల శ్రీరామ్**



దీక్షలో పాల్గొన్న పరిటాల శ్రీరామ్ తదితరులు

ధర్మవరం టౌన్; సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : నీతివంతుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. చంద్రబాబు అరెస్టు నేపద్యంలో పార్టీ పిలుపుమేరకు బుధవారం జరిగిన 'బాబుతోనే నేను' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయాల కోసం సొంత బాబాయినే చంపించిన వ్యక్తి ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడును అరెస్టు చేసి జైలుకు పంపించడంలో అతిశయోక్తి ఏముందని ఆయన ప్రశ్నించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నిర్వహణలో ప్రతి రూపాయకూ లెక్క ఉందని, అయినే దురుద్దేశంతో చంద్రబాబును జైలుకు పంపారని ఆయన వాపోయారు. చంద్రబాబు అరెస్టును రాష్ట్ర ప్రజలు వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వానికి పట్టడంలేదని విమర్శించారు. అసలు స్కాం జరగనిచోట ఏదో జరిగిందని నిరూపించే కుట్ర జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు స్కాం జరగలేదని, తన స్టేట్‌మెంట్ ఆధారంగా బాబును అరెస్టు చేయడం ఏమిటని నాటి ఫైనాన్స్ శాఖ ప్రధాన కార్యదర్శి పివి రమేష్ అంటున్నారని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ నిర్వహణలో ప్రతి రూపాయకూ లెక్కలు చూపిస్తామని అధికారులు చెబుతున్నారని వాటిని ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. ఈ కేసులో అరెస్టు చేయాల్సివస్తే మొదట అధికారులను అరెస్టు చేయాలని ఆయన స్పష్టం చేశారు. అయితే తాము కుంగిపోలేదని, మరింత ఉత్సాహంతో పనిచేసి పార్టీని అధికారంలోకి తెచ్చుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు బయటకు వచ్చేవరకూ ఏదో ఒక రూపంలో నిరసన తెలియజేస్తామని ఆయన తెలిపారు. ఇది చంద్రబాబు కోసం కాదని, ప్రజల కోసమేనన్న విషయం జనం గమనించాలని ఆయన కోరారు. అందుకే చంద్రబాబు నైజం ఎరిగిన వారు ఆయన పక్షాన నిలబడి పోరాటానికి సిద్దం కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులతో కలసి పరిటాల శ్రీరామ్ దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షలకు జనసేన పార్టీ నాయకులతో పాటు పలు ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, పెద్దఎత్తున ప్రజలు మద్దతు తెలిపారు.

# వైభవంగా బీబీ జైనబ్బీ అమ్మవారి 'గంధం' ఊరేగింపు

**-ఉరవకొండలో నేత్ర పర్వంగా మొదలైన ఉరుసు ఉత్సవాలు**

**-మతాలకు అతీతంగా తరలివచ్చిన హిందూ, ముస్లింలు**



దర్గాలో అమ్మవారి సమాధిపై చాదర్ పూలు కప్పిన దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ హజరత్ బీబీ జైనబ్బీ రహంతుల్లా అలైహే వారి ఉరుసు ఉత్సవాలు బుధవారం



ప్రత్యేకంగా అలంకరించిన అశ్వవాహనంలో గంధం ఊరేగింపు దృశ్యం

అత్యంత వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఆనవాయితీ ప్రకారం రాత్రి 'గంధం' ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. కీ॥శే॥అల్లవరెడ్డి ఇంటి నుండి గంధాన్ని ప్రత్యేకంగా అలంకరించిన అశ్వవాహనంలో ప్రధాన వీధుల గుండా మేళతాళాలు, డప్పుల వాయిద్యాల నడుమ బాణాసంచా పేల్చుతూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అర్ధరాత్రి గంధాన్ని దర్గాకు చేర్చి అమ్మవారి సమాధి వద్ద వుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఊరేగింపులో మతాలకు అతీతంగా హిందూ, ముస్లింలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఉరుసు ఉత్సవానికి దర్గాను సర్వాంగ సుందరంగా ఎల్ఈడీ విద్యుత్ దీపాలతో అలంకరించారు. బస్టాండ్ నుండి దర్గా వరకు ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన స్వాగత తోరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఉరుసు ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి ఆధ్వర్యంలో సర్కిల్‌లోని ఎస్ఐలు సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. నేడు (గురువారం) ఉరుసు జరుగనుండగా 15న జియారత్ జరుగనుంది. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షులు హోతూరు బాషా, కార్యదర్శి జి.యం.ఎస్.షాకీర్, ఉపాధ్యక్షులు బ్యాళ్ల ప్రసాద్, సహాయ కార్యదర్శి తాషా ఖాదర్‌బాషా, గంగవరం శర్మాస్, అసోసియేట్ ప్రసిడెంట్ వడ్ల సలీమ్, కోశాధికారి జండా జిలాన్‌బాషా, సహాయ కోశాధికారి బేల్దార్ శర్మాస్, టీమ్ మేనేజర్ ప్రతాప్‌రెడ్డి, గౌరవ సలహా సభ్యులు పామిడి జాకీర్, అయ్యార్ దాదు, జి.వన్నూరుసాబ్, డైరెక్టర్లు అయ్యార్ బాబా, జి.నబీరసూల్, సి.ప్రభాకర్, తాజుద్దీన్, కె.యూసుఫ్, యస్.సాయిక్రిష్ణ, బి.వేమన్న, ముల్లా జిలాన్, సిలార్ శర్మాస్ వలి, డి.షంషుద్దీన్, యం.అన్వర్, ఎ.ఆసీఫ్, జి.షేక్షావలి, కె.మహేష్, జి.నూర్‌మహమ్మద్, తేజ పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ గజదొంగల్ని శిక్షించి బాధితులకు డిపాజిట్లు ఇప్పించండి

**-15న జరిగే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి -కరపత్రాల విడుదలతో అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్**



కరపత్రాలు విడుదల చేస్తున్న అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్

ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : 32 లక్షల కుటుంబాల కష్టార్జితాన్ని కొల్లగొట్టిన అగ్రిగోల్డ్ గజ దొంగల్ని శిక్షించి, సర్వం కోల్పోయి ఆర్థిక, మానసిన ఒత్తిడితో రోజులు నెట్టుకొస్తున్న బాధితులకు డిపాజిట్లు ఇప్పించండి అన్న నినాదంతో ఈనెల 15న చేపట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో బుధవారం అసోసియేషన్ బాధ్యులు సీపీఐ నాయకులతో కలిసి ఛలో విజయవాడ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దేశ్వర మాట్లాడుతూ ఛలో విజయవాడ కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 గంటలకు కళాక్షేత్రం నుండి ప్రదర్శన అనంతరం జింఖానా గ్రౌండ్‌లో అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావ దీక్ష కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి తలారి మల్లికార్జున, అసోసియేషన్ మండల అధ్యక్షుడు తిమ్మరాజు, బాధితులు మల్లేశు, ప్రభాకర్, రంగస్వామి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# ఉండబండలో న్యాయ విజ్ఞాన సదస్సు

**-చట్టాలపై అవగాహన కల్పించిన న్యాయమూర్తి డి.దుర్గా కళ్యాణి**



అవగాహన కల్పిస్తున్న ఉరవకొండ మున్సీఫ్ మేజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జీ డి.దుర్గా కళ్యాణి

ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని విడపనకల్లు మండలం ఉండబండ గ్రామంలో బుధవారం మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. స్థానిక ఆర్డీటీ పాఠశాల ఆవరణంలో జరిగిన సదస్సులో ఉరవకొండ మున్సీఫ్ మేజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జీ డి.దుర్గా కళ్యాణి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. న్యాయమూర్తి డి.దుర్గా కళ్యాణి లోకాయుక్త, ఉప లోకాయుక్త, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ గూర్చి వివరించారు. మహిళల రక్షణ కోసం రూపొందించబడిన చట్టాలు, చిన్నపిల్లల కోసం తీసుకొచ్చిన ఫోక్సో చట్టం తదితరాల గూర్చి వివరించారు. సివిల్, క్రిమినల్ తగాదాలు, ప్రామిసరీ నోట్లుపై అవగాహన కల్పించారు. సమాజంలో పురుషులతో సమానంగా మహిళలకు చట్టాల ద్వారా ఎన్నో హక్కులు కల్పించబడ్డాయని వాటిని తెలుసుకోవాలన్నారు. గృహ హింస, వరకట్న వేధింపులు, బాల్య వివాహాలు, అఘాయిత్యాలు, అత్యాచారాల నివారణకు చట్టాలు ఉన్నాయన్నారు. ఎవరికైనా ఎటువంటి న్యాయ సహాయం కావాలన్నా ప్రజలు మండల న్యాయసేవాధికార కమిటీను ఆశ్రయించి ఉచితంగా పొందవచ్చని సూచించారు. గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు గొడవలుపడి కేసులు పెట్టుకోవవద్దని ఏదైనా సమస్య ఉత్పన్నమైతే దాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

# రామరాజ్యం కంటే మెరుగైంది జగన్ పాలన..!

**-గొప్ప మానవతావాది జగన్ ఆయన కక్ష పూరితంగా వ్యవహరించరు**

**-నాలుగేళ్లలో నియోజకవర్గంలో రూ.3వేల కోట్ల సంక్షేమ కార్యక్రమాలు**

**-నూతన పింఛన్ల పంపిణీలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : నాడు త్రేతాయుగంలో రామరాజ్యంలోనైనా ఏవైనా తప్పులున్నాయేమోగాని నేటి జగన్ జగన్ పాలన అంతకంటే మెరుగ్గా కొనసాగుతోందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో బుధవారం జరిగిన నూతన పింఛ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షత వహించగా ఎంపీడీఓ యం.డి.అమృత్ రాజ్, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, ఎంటీసీ, కురుబ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు జోగి వెంకటేష్, కె.గోవిందు, టౌప్ బ్యాంకు అధ్యక్షుడు సాదు కుళ్లాయిస్వామి, ఉపాధ్యక్షులు చంగల మహేష్, సీఐ వి.హరినాథ్, పంచాయతీ కార్యదర్శి ఏ.వి.రమణకుమార్ తదితరులు హాజరుకాగా వారితోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలిసి ఆయన లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం అవకాశం దొరికినపుడల్లా సంక్షేమ కార్యక్రమాల్లో కోత విధిస్తూ రాగా జగన్ ప్రభుత్వం ప్రతి 6 నెలలకు ఒకసారి సంక్షేమ కార్యక్రమాలను పెంచుకొంటూ పోతోందన్నారు. గడిచిన నాలుగేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 28 లక్షల మందికి పింఛన్లను వైసీపీ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం 65.90 లక్షల మందికి పింఛన్లకై 1,800 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. మండలంలో 10,560 మందికి వివిధ రకాల పింఛన్లు వస్తున్నాయని కొత్తగా 614 మందికి పింఛన్లు వచ్చాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ లబ్దిదారులకు బరువుగా కాకుండా గౌరవంగా, బాధ్యతగా భావిస్తోందన్నారు. జగన్ కక్షపూరితంగా వ్యవహరించే వ్యక్తికాదని ఆయన గొప్ప మానవదావాదని అన్నారు. చంద్రబాబు అవినీతికు పాల్పడ్డాడు కాబట్టి ఆయన్ను జగన్ అరెస్టు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు క్షేమంగా బయటికి రావాలని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**- మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

మడకశిర టౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : పట్టణంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యం బాగుండాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ కేసుల నుంచి బయట పడాలని వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి 116టెంకాయలు కొట్టారు. చర్చిల్లో, మసీదులో ప్రత్యేక ప్రార్తనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుదు అక్రమంగా అరెస్టు చేసిన కేసు నుంచి బయటపడాలని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో, చర్చిలో మసీదులో ప్రత్యేక పూజలు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఎండి కూడా చెబుతున్నాడన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోలేదని ఇప్పటికీ వాటికి సంబంధించిన ఆడిట్ సమర్పిస్తామంటున్నారు. కక్షపూరితంగా ఈ వైసీపీప్రభుత్వం చంద్రబాబునాయుడుని కేసులో ఇరికించిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల కన్వీనర్లు మనోహర్, లక్ష్మీనారాయణ, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, కళ్లుమరీ సర్పంచు నాగరాజు, మాజీ కౌన్సిలర్లు ప్రజెంట్ కౌన్సిలర్లు, మాజీ ఎంపిటిసి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాలకృష్ణుని మందిరంలో అభిషేకాలు, పూజలు

**-41 రోజులపాటు కొనసాగుతాయన్న ఆలయ కమిటీ**



గోపాలకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కనగల నూతన గోపాలకృష్ణ మందిరంలో బుధవారం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టాపన జరిగిన రోజు నుండి 41 రోజులపాటు అభిషేకాలు, పూజలు కొనసాగుతాయన్నారు. ఎవరైనా భక్తులు స్వామి వారికి అభిషేకాలు, పూజలు చేయించాలని నిర్ణయించుకుంటే 250 రూపాయలు కమిటీకు చెల్లిస్తే అభిషేకానికి అవసరమైనవన్నీ సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.

# ప్రాణాలు అర్పించైనా చంద్రబాబును కాపాడుకుంటాం

**- గుండుమల తిప్పేస్వామి**

**- 500 కొబ్బరి కాయలు కొట్టి దేవునికిప్రార్ధనలు**



స్వామికి పూజలు చేస్తున్న దృశ్యం

అగళి, సెప్టెంబర్ 13 ప్రభాత వార్త : మాజీ ముఖ్య మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబునాయుదుని అవినీతికి పాల్పడకున్నా.. అవినీతికి పాల్పడినట్లు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి వైఎస్ఆర్‌సివి ప్రభుత్వం జైల్లో పెట్టిందని చంద్రబాబునాయుడు త్వరగా జైలు నుంచి బయటికి రావాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున శంకరేశ్వరస్వామి దేవాలయం వద్దకు చేరి 501 కొబ్బరి కాయలను కొట్టారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 16 నెలలపాటు జగన్ జైలులో ఉండి వచ్చినందుకు కక్షతో ఏ అవినీతికి పాల్పడకున్నా చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి జైల్లో పెట్టారని, ఇది ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు ప్రజల అభివృద్ది కోసం నిరంతరం పాటుపడి ఈ విభజిత ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబుపై కక్షతో, పగతో కేసులు బనాయించి జైలులో పెట్టారని, వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ ప్రజా వేదికను కూల్చి విధ్వంస పాలన ప్రారంభించి అదే ఒరవడిని కొనసాగిస్తున్నారని, నాలుగున్నరేళ్లపాటు ప్రతిపక్షాలను అనగదొక్కారని, హక్కుల కోసం ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం ప్రతిపక్షాలు గొంతెత్తితే వాటిని పోలీసులు అడ్డం పెట్టుకుని, వ్యవస్థలను అడ్డం పెట్టుకుని మచ్చలేని చంద్రబాబుపై అవినీతి మరక అంటించి జైలులో పెట్టించి జగన్ సునకానందం పొందుతున్నారని విమర్శించారు. ప్రాణాలైన అర్పించి చంద్రబాబునురక్షించుకుంటామని తెలుగుదేశం పార్టీ న్యాయపోరాటం చేస్తుందని గుండుమల అన్నారు. చంద్రబాబును జైలులో పెట్టి ఎన్నికలకు వెళ్లాలని జగన్ కుట్ర చేస్తున్నారని, చంద్రబాబునాయుడు నాయులను తయారు చేసే ఫ్యాక్టరీని సృష్టించారని, ప్రతి కార్యకర్త ఒక సైనికునిలా పని చేసి చంద్రబాబును రక్షించుకోవడంతోపాటు ఎన్నికల్లో కూడా తెలుగుదేశం జెండాను ఎగురవేస్తామన్నారు. చంద్రబాబును ఎంత అనగదొక్కితే అంత పైకి వస్తారని వారు అన్నారు. చంద్రబాబు విడుదలయ్యే వరకు తెలుగుదేశం పార్టీ పోరాటాలు ఆగవని గుండుమల తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, కన్వీనర్ కుమారస్వామి, నాయకులు బసవరాజు, రాజన్న, శివలింగప్ప, వెంకటేష్, షౌకతలి, నరసింహప్ప, భూతరాజు, తిప్పేస్వామి, జయరామ్, సర్పంచులు లక్ష్మన్న, నరసింహమూర్తి, ఎంపిసిటి చంద్రప్ప, గురుమూర్తి, రమేష్, లింగరాజు, కరియన్న, దినేష్, రామచంద్రారెడ్డి, శివన్న, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలు బాగుండాలంటే జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాలి

**- రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్‌పొగాకు రామచంద్ర**



గ్రామస్తులతో మాట్లాడుతున్న రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్‌పొగాకు రామచంద్ర

సోమందేవపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు బాగుండాలంటే వంలో వరాం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి



నరేంద్ర రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న దృశ్యం

కావాలని రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. తుంగోడు పంచాయితీ కొనతట్టుపల్లి గ్రామంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది స్థానిక వైకాపా నాయకులు గజమాలతో సత్కరించారు. సుధాకర్‌రెడ్డి, వెంకటనారాయణరెడ్డి, అంజనాచార్యులతో కలిసి ఇంటింటా తిరుగుతూ వచ్చే ఎన్నికల్లో వైకాపాను ఆశీర్వదించాలని కోరారు. గడపగడప కార్యక్రమం ఇప్పటి వరకు గ్రామంలో ఎమ్మెల్యే నిర్వహించలేదని పలువురు గ్రామస్తులు వాపోయారు. ప్రతి గడపలో ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూప్రభుత్వ పథకాలను వివరిస్తూ పేద బడుగు బలహీన వర్గాల వారికి రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సాయాన్ని వివరించారు. వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న లబ్దిని పేదలకు తమ ఇళ్ల వద్దే పింఛన్ అందజేస్తున్న వైనాన్ని వివరించారు. అవినీతి రహిత పాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి అవ్వడానికి అందరూ ఏకతాటిపైకి రావాలని ఆ దిశలో పురోగమనించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయన వెంట పెనుకొండ నియోజకవర్గం వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రజల్లో తీసుకెళ్లండి



సమావేశం దృశ్యం

అమరావురం, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త: మండలంలోని ప్రతి గ్రామంలోనూ దీర్ఘకాలిక వ్యాధుల సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు చేదోడుగా ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రజల్లో తీసుకెళ్లాలని ఎంపిడిఓ మునిస్వామి,ఎంపిపి ఈరన్న,జడ్పిటిడి స్వారక్క నరసింహమూర్తిలు కోరారు.ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశ భవనం నందు ఆరోగ్య కార్యకర్తలు గ్రామ కార్యదర్శులు మరియు వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు.గ్రామాల్లో ప్రజల యొక్క ఆరోగ్య విధానాలను,వారికి కావలసిన ఆరోగ్యపరమైన సౌకర్యలను అందిచడానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం దీర్ఘకాలిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మందులు,సౌకర్యాలను కల్పించడానికి కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.ప్రస్తుతం సీజనల్ వ్యాదుల పట్ల అవగాహన కల్పించడంతో పాటు గ్రామాల్లో పారిశుధ్యం పాటించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు గ్రామాల్లో పారిశుధ్యం పాటించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమం నందు ఈఓఆర్‌డి భాస్కర్,ఆరోగ్య శాఖ ఉమాపతి,గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మసీదులో ప్రార్థనలు

అగళి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టారని వారు త్వరగా విడుదల కావాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మడకశిర తెలుగుదేశ పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో అగళి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మచ్చలేని వ్యక్తిగా చంద్రబాబునాయుడు త్వరగా బయటికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉమేష్, కుమారస్వామి, శ్రీనివాస్, షౌకతలి, అలీఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విడుదల కోసం టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు



విశేష పూజలు నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

అమరావురం, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త: మండల కేంద్రం లోని వాసవి కన్యరా పరమేశ్వరి దేవాలయం,శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలం నందు మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్,టీడీపీ రాష్ట్ర ఉపాద్యాక్షుడు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు జైలు నుండి త్వరగా విడుదలై ప్రజా క్షేత్రంలో అడుగు పెట్టాలని నినాదంతో ప్రత్యేక పూజలు జరిపారు.ఈ సందర్భంగా అమ్మవారికి స్థానికి నాయకులు ప్రత్యేక పూజలతో ఆలంకరణ చేసి వాసవి కన్యాకా మాతకు,వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూలు జరిపారు.రాష్ట్రంలో వైకాపా పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే ప్రతి పక్షాల గోంతు నోక్కడం పనిగా ప్రవర్తిస్తున్న ముఖ్య మంత్రి జగన్‌కు బుద్ది చేప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.మచ్చాలేని నాయకుడు చంద్రబాబును ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్ట్ చేసి జైలుకు పంపి ఆనైతిక పాలనను కొనసాగిస్తున్నట్లు వారు ఆరోపించారు.ఈ కార్యక్రమం నందు జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి,మండల కన్వీనర్ గణేష్, మండల ప్రధాన కార్యదర్శి జయరామప్ప,శివరుద్రప్ప,బీసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణామూర్తి,చంద్రశేఖర్‌గౌడ్,నాగరాజు,చంద్రశేఖర్ గుప్తా,రాఘవేంద్ర గుప్తా,సిద్దేశ్,తిప్పేస్వామి,మాజీ సర్పంచ్ హనుమంతరాయ, సేకునప్ప,నవీన్ కుమార్,హనుమంతరాయ తదితరులు పాల్గొన్నారు.

# రైలుకిందపడి యువకుడు ఆత్మహత్య



రైలుకిందపడి యువకుడు మృతి చెందిన దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : పట్టణంలోని బిసి కాలనీకి చెందిన శివలింగప్ప (33) అనే యువకుడు బుధవారం రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తాళ్లకేరి, సుంకమ్మల కుమారుడైన ఇతను మంగళవారం రాత్రి తన రెండవ భార్యతో గొడవపడి ఇంటి నుండి బయటకు వెళ్లిపోయాడు. తదుపరి తన ఇంటి సమీపంలోని రైల్వేట్రాక్‌పై రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అందిన ఫిర్యాదు మేరకు రైల్వేపోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కిట్లు పంపిణీ చేసిన సిడిపిఒ



సిడిపిఒ కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : గుత్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గర్భవతులు, బాలింతలకు ప్రభుత్వం కేటాయించిన కిట్లను బుధవారం సిడిపిఒ ఢిల్లీశ్వరి అంగన్‌వాడి కార్యకర్తలకు పంపిణీ చేశారు. స్థానిక ప్రాజెక్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మొదటి విడత టిహెచ్ఆర్, ఎఫ్ఆర్ఎస్‌లను మూడవ శుక్రవారం పంపిణీ చేయాలని సూచించారు. ఎఫ్ఆర్ ద్వారా లబ్దిదారులకు వాటిని అందచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సిడిపిఒ నాగమణి, సూపర్‌వైజర్లు నాగేశ్వరి, పుష్పావతి, ప్రియాంక, లక్ష్మీనారాయణమ్మ, కృష్ణవేణి, షాహిదీ, గౌరి, తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన టీడీపీ రిలే నిరాహార దీక్షలు

**- తొలిరోజు దీక్షల్లో ఉరవకొండ మండల నాయకులు, కార్యకర్తలు**



టీడీపీ రిలే నిరాహార దీక్షల దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరశిస్తూ ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. స్థానిక మండల కాంప్లెక్స్ అవరణంలో ప్రధాన రహదారికి పక్కన ఏర్పాటు చేసిన శిబిరంలో తొలిరోజు ఉరవకొండ మండల నాయకులు, కార్యకర్తలు "బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం" అన్న నినాదంతో ఫ్లెక్సీ ఏర్పాటు చేసి రిలే దీక్షలో పాల్గొన్నారు.

# నూతన ఎంపిడిఓగా రవిప్రసాద్



పదవీ బాధ్యతలు చేపడుతున్న ఎంపిడిఓ

అగళి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : అగళి నూతన ఎంపిడిఓగా రవిప్రసాద్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. వీరు అనంతపురం జడ్పి ఆఫీసులో ఏఓగా పని చేస్తూ పదోన్నతిపై అగళి ఎంపిడిఓగా వచ్చినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాతవార్త నూతన ఎంపిడిఓను పలకరించగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని వారు తెలిపారు. అదే విధంగా ఎంపిపి రేణుకా కామరాజు, వైకాపా నాయకులు, సర్పంచులు ముద్దరాజు, రామకృష్ణప్ప, నటరాజు, సతీష్, హనుమంతరాయప్ప, వైఎస్ఆర్‌సిపి నాయకులు నూతన ఎంపిడిఓకు పూలమాలలు వేసి సన్మానించి స్వాగతం పలికారు.

# ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలు చేపట్టరాదు

**- తహాశీల్దారు నాగభూషణం**

గుడిబండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అక్రమ కట్టడాలు చేపట్టరాదని తహాశీల్దార్ నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని 851/4, 5 సర్వే నెంబర్లలో దాదాపు 1.94 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని ఈ సర్వే నెంబర్లలో ఎవరూ ఎలాంటి అక్రమ కట్టడాలు నిర్మించాలని మండల ప్రజలకు తెలియజేస్తున్నామని, ఈ నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వం భూమిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.




ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

07ATP13_07ATP13.qxd 13-09-2023 PM 10:37 Page 1



## నూతన పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**


నూతన ఫించన్ అందచేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రి పట్టణంలోని బుక్కపట్నం వీధిలోని సచివాలయంలో నూతనంగా మంజూరైన ఫించన్లను బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అర్హత వుండి పథకాలు అందని వారు ఆయా సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే వారికి తప్పకుండా న్యాయం చేయడం జరుగుతుందని ఆయన తెలియచేశారు.

## వైసిపి నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**తాడిపత్రి అర్బన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**


సూర్యనారాయణను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

పట్టణంలో నివాసం వుంటున్న వైసిపి నాయకుడు మాయకుంట్ల సూర్యనారాయణను బుధ వారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన ఆరోగ్య పరిస్థి తులను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని సూచించారు.

## ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు

**తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**


కార్యక్రమంలో పాల్గొన్న సాయిప్రతాప్‌రెడ్డి

వైసిపి ప్రభుత్వంలో ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని యువనాయకులు కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కావేటి సముద్రం గ్రామంలో బుధవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి గడపకు వెళుతూ ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. వృద్ధులను ఆప్యాయ ంగా పలకరిస్తూ ఫించన్లు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టెక్‌లో ఓరియెంటేషన్ ప్రోగ్రాం



అవగాహన కల్పిస్తున్న దృశ్యం
హాజరైన విద్యార్థులు

**తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం డిప్లొమో విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. కొత్త విద్యార్థులు ఎలా వుండాలి, ఏ విధంగా డిప్లొమో వుంటుంది అనే దానిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ సురేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యకు డిప్లొమో అనేది బీజమన్నారు. అందరూ కష్టపడి చదవాలన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు డిప్లొమో పరీక్షలు, సిలబస్ గురించి వివరించారు. అనంతరం సురేష్‌రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన చదువు ఎంతో ముఖ్యమని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో పాటు బాగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఓఎ నటరాజేశ్వర్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్, డిప్లొమో ఇన్‌చార్జ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

**-రెండు గ్రామాల్లో పర్యటించిన జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ**

**పెద్దపప్పూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**


పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ

పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ వ్యవసాయాధికారులకు సూచించారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి హాజరైన ఆమె కార్యక్రమం అనంతరం మండల పరిధిలోని షేక్‌పల్లి, గార్లదిన్నె గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట నమోదు కార్యక్రమానికి ఈ నెల 30వరకు గడువు పెంచినట్లు తెలిపారు. అలాగే ఆయా గ్రామాల్లో కౌలు రైతులకు వ్యక్తిగతంగా కౌలు గ్రూపులకు బ్యాంకు రుణాలు అందించాల్సిన బాధ్యత వ్యవసాయాధికారులదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఏ చెంగల్‌రాయుడు, వ్యవసాయాధికారులు ఆంజనేయులు, శంకర్‌లాల్‌నాయక్, కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎఇఒ గంగులయ్య పాల్గొన్నారు.

## నీటికుంటలో పడి చిన్నారి మృతి

**తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**


మృతి చెందిన చిన్నారి

మండలంలోని చల్లవారిపల్లి గ్రామంలో ఉషశ్రీ అనే చిన్నారి నీటికుంటలో పడి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. 4వ తరగతి చదువుతున్న ఉషశ్రీ పాఠశాల నుండి ఇంటికి వెళుతున్న సమయంలో ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందింది. దీంతో కుటుంబసభ్యుల ఆర్తనాదాలు గ్రామస్తులను కంటతడి పెట్టించింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

## రైతు భరోసా కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**పుట్లూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ రైతు భరోసా కొరకు రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాల్లోని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, విలేజ్ సిరికల్చర్ అసిస్టెంట్‌లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కాత్యాయిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త పట్టాదారు పాసుపుస్తకం తీసుకున్న రైతులు, అర్హత వుండి ఇప్పటి వరకు రైతు భరోసా పడని రైతులు కూడా ఆర్‌బికెల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె తెలిపారు.

## చంద్రబాబు అరెస్ట్ మన దౌర్భాగ్యం

**-మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి**

**తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**


దీక్ష చేస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ మన దౌర్భాగ్యమని మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందుకు నిరసనగా పట్టణ పోలీసుస్టేషన్ సర్కిల్‌లో బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడును కావాలనే అక్రమ కేసులో ఇరికించారన్నారు. ఆయన ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సేవలను ఆంధ్రప్రదేశ్ ప్రజలు తలుచుకుంటున్నారంటే ఆయన సేవలే ఆయనకు మంచి జరుగుతుందన్నారు. చంద్రబాబుకు మద్దతుగా తాడిపత్రి నియోజకవర్గం ప్రజలు వున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అస్మిత్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాయపడిన విలేకరిని పరామర్శించిన హర్షవర్ధన్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**


విలేకరిని పరామర్శిస్తున్న దృశ్యం

పట్టణంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడిన విలేకరి సుబ్బారెడ్డిని బుధవారం యువ నాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో సుబ్బా రెడ్డికి ఛాతి పైభాగంలో ఎముక విరగడంతో అనంతపురం పట్టణంలోని కుమార్ ఆసుపత్రికిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న హర్షవర్ధన్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకుని గాయపడిన విలేకరి సుబ్బారెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

## ఆర్థిక సాయం అందచేసిన అల్లారఖ వెల్ఫేర్ సొసైటీ


ఆర్థిక సాయం అందచేస్తున్న అయూబ్

**తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలో అల్లారఖ సొసైటీ తరుపున పేదవారికి ప్రతి నెలా ఏదో ఒక రకంగా సొసైటీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం రమేష్‌రెడ్డికాలనీలోని మజీద్ ఏ హుసెనీ దర్గా మరమ్మతులకు మజీద్ ముతవల్లి షేర్‌ఖాన్‌కు 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. అదేవిధంగా ఏటిగడ్డపాలెంలో నివాసం వుంటున్న దస్తగిరిమ్మ కుమార్తె వివాహానికి సొసైటీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు ఖాదర్‌బాష, మహమ్మద్‌రఫీ, గౌస్‌పీరా, జాఫర్, అల్లారఖ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అయూబ్‌బాష, మహబూబ్‌బాష, నజీర్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ

**యాడికి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**


నూతన పెన్షన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని రాయల చెరువు గ్రామంలో బుధ వారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు నూతన వైఎస్ఆర్ పెన్షన్ కానుక రెండవ విడత పెన్షన్ వారోత్సవాల్లో భాగంగా లబ్దిదారులకు వైఎస్ఆర్ నూతన పెన్షన్ కానుక మొత్తాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో తలారి నాగేష్, డీలర్ రషీద్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుండి మండల స్థాయి క్రీడాపోటీలు

**యల్లనూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**


పిఇటిలతో మాట్లాడుతున్న ఎంఇఒ-2

మండలంలోని చిలమకూరు ఏపి మోడల్‌స్కూల్ క్రీడామైదానంలో గురువారం నుండి ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఇఒలు చంద్రశేఖర్, పరమేశ్వర్‌రెడ్డిలు తెలిపారు. కబడ్డీ, ఖోఖో త్రోబాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్, యోగా పోటీలు వుంటాయన్నారు. మండలంలోని పాఠశాలలో అండర్-14, అండర్-17 బాలబాలికల క్రీడాపోటీలకు ఎంపిక పోటీలు వుంటాయని వారు తెలిపారు.

## సమగ్ర భూ సర్వేపై గ్రామసభ


గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

**యల్లనూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

మండలంలోని తిరుమలాపురం గ్రామంలో బుధవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచు రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వేయర్ శర్వాణి సమగ్ర భూ సర్వేపై రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేయర్ మాట్లాడుతూ భూములకు ఖచ్చితమైన గుర్తింపు ద్వారా రైతులకు ప్రయోజనం జరుగుతుందన్నారు. సర్పంచు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర భూ సర్వే రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ శంకర్‌ప్రసాద్, సచివాలయం సర్వేయర్ రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన సిఐ

**కదిరి టౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**


ఎమ్మెల్యేను కలిసిన రూరల్ సిఐ వెంకటేశ్వర్లు

రూరల్ సిఐగా వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు.

## ఎన్ఎంయు నాయకుల సంబరాలు

**కదిరి టౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**


గుర్తింపు పత్రాన్ని డిపో మేనేజర్‌కు అందజేస్తున్న నాయకులు

రాష్ట్ర ప్రభుత్వంలోకి విలీనం కాబడిన ఉద్యోగులకు అత్యధిక సంఖ్యాబలం గల ఎన్ఎంయుకు జీవో నెంబర్ 96 ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం పట్ల బుధవారం ఆ సంఘం నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ మేరకు గుర్తింపు పొందిన పత్రమును డిపోమేనేజర్ మైనుద్దీన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరిమోహన్, రామకృష్ణ, బైరిశెట్టి, వెంకటప్ప, ప్రభాకర్‌రెడ్డి, మల్లికార్జున, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పైశాచిక ఆనందం కోసమే చంద్రబాబు అరెస్టు



ర్యాలీ నిర్వహిస్తున్న టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

**కదిరి టౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

జగన్ పైశాచిక ఆనందం కోసమే మాజీ ముఖ్యమంత్రి , తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించారని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ప్రధాన కార్యదరి ఝశ సల్మాన్‌ఖాన్ ఆరోపించారు. బుధవారం చంద్రబాబుకు మద్దతుగా పట్టణంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కందికుంట వెంకట ప్రసాద్‌కు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సల్మాన్‌ఖాన్ మాట్లాడుతూ.. వైకాపా అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు. కార్పోరేషన్ ద్వారా శిక్షణ పొంది వివిధ ప్రాంతాలలో ఐటి ఉద్యోగాలు చేస్తున్నారని అలాంటి కార్పోరేషన్‌లో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సిఐడి అధికారులు చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించడం ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబును పోలీసు అధికారులు అరెస్టు చేసిన విధానం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని విమర్శించారు. వైకాపా సర్కారుపై అన్ని వర్గాల ప్రజలు విసిగెత్తిపోయారని, వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుట్రలో భాగమే చంద్రబాబు అరెస్ట్

**- ఆర్సీపి జిల్లా కార్యదర్శి మున్నా**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్సీపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

వైసిపి అధినేత, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పన్నిన కుట్రలో భాగమే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్ అని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ సత్యసాయి జిల్లా కార్యదర్శి మున్నా ఆరోపించారు. మండల కేంద్రంలోని మున్నా నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టీడీపీకి వస్తున్న ప్రజాదరణ చూసి వచ్చే స్వారత్రిక ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాభవం తప్పదన్న భయంతో జగన్ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో నిరాధారమైన అభియోగాలు మోపి చంద్రబాబును అరెస్ట్ చేశారన్నారు. ఇది ప్రతిపక్ష నాయకులపై కక్ష్య సాధింపు చర్య అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన టీడీపీ యాత్రలకు ప్రజల నుంచి అపూర్వ స్పందన రావడంతో జర్ణించుకోలేక జగన్ ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడన్నారు. వైసిపి అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు అవుతున్నా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును పేరు చేర్చి ఇప్పుడు అరెస్ట్ చేయడం జగన్ నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. దొంగే దొంగ దొంగ అన్నట్లు ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితులు నెలకొన్నాయన్నారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు లాంటి వ్యక్తులను అరెస్ట్ చేయాలంటే గవర్నర్ అనుమతి తప్పనిసరి అన్నారు. అలా కాకుండా మోస్ట్ వాంటెడ్ క్రిమినల్‌లా, విదేశాలకు పారిపోతున్న తీవ్రవాదులను అరెస్ట్ చేయడం ఎంటిని ప్రభుత్వతీరుపై మండి పడ్డారు. వైసిపి పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్న సంగతి గుర్తెరిగి మసలుకోవాలని ఆయన హితవు పలికారు. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా చంద్రబాబు కడిగిన ముత్యంలా మళ్లీ ప్రజల్లోకి వస్తాడన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి శశికుమార్, వెంకటరమణ, రాజగోపాల్, మహిళా నాయకురాలు శివమ్మ తదితరులు పాల్గొనా ్నరు.

## బుధవార ప్రియుడికి శ్రావణమాస పూజలు

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**


పూజలందుకుంటున్న స్వామి వారి మూల విరాట్టు

మండలంలోని యంకొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు ఆధ్వర్యంలో బుధవార ప్రియుడు అయ్యప్పస్వామికి శ్రావణమాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి జన్మనక్షత్రం మేరకు బుధవారం ప్రీతిపాత్రమైన రోజు సందర్భంగా నిజశ్రావణ మాసం ఆఖరి బుధవారం స్వామి వారి మూల విరాట్టుకు అభిషేకాలు, అర్చనలు, పుష్పలంకరణ; నూతన వస్త్రాలు, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తర్థీప్రసాదాలు అందచేశారు.

## 80 లక్షల వ్యయంతో సిసి రోడ్లు అభివృద్ధి

**- భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి**


సిసి రోడ్డుకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే, గ్రామ సర్పంచ్ పంచరత్నమ్మ

**నల్లచెరువు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని విజయలక్ష్మీ కాలనీ నందు గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ. 20లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణానికి కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటా ్లడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వ యంత్రాంగంతో ప్రతి గడపను సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించే విధంగా పరిష్కార మార్గాన్ని అన్వేషించడం, సమస్యలు పరిష్కారం కానటువంటి వాటిపై అధికారులు దృష్టికి తీసుకుపోవడం ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు మంచి మర్గాన్ని ఏర్పరిచామన్నారు. అంతేకాకుండా ప్రతి సచివాలయం పరిధిలో కార్యక్రమాన్ని ముగించుకున్న వెంటనే రూ. 20లక్షల రూపాయలను మంజూరు చేసి, ఈ మొత్తంలో సచివాలయం పరిధిలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు వెసులుబాటు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, గ్రామసర్పంచ్ పంచరత్నమ్మ, ఉత్తన్న, ప్రజాప్రతినిధులు మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెకు సంఘీభావం తెలిపిన టిడిపి నాయకులు


పల్లెకు సంఘీబావం తెలుపుతున్న నాయకులు

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుట్రపన్ని చంద్రబాబు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతుగా ఓడీచెరువు మండలం నుండి టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బుధవారం పుట్టపర్తి ఆర్డీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో పల్లెతో పాటు రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, నియోజవక వర్గ బిసి సెల్ కార్యదర్శి ఇడగొట్టు ఆంజనేయులు, పార్లమెంట్ రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్, ఎస్సీ సెల్ బడిశం రామాంజినేయులు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీబావం తెలియచేశారు.

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం


వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**యాడికి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కమలపాడురోడ్డు, రాఘవేంద్రకాలనీలో వున్న అగాపే వృదా ్ధశ్రమంలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొట్టాలపల్లి పంచాయతీకి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొమ్మ సోమలింగారెడ్డి, సరస్వతమ్మల మనవడు సాయిసిదా ్ధర్థ 18వ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు కొమ్మ కిరణ్‌కుమార్, ఉమాదేవిలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు బత్తుల ప్రసాద్ తెలిపారు.

## కారు - టిప్పర్ ఢీ


గాయపడిన వారిని పరిశీలిస్తున్న దృశ్యం

**యాడికి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

యాడికి పెట్రోల్‌పంపు సమీపంలో బుధవారం కారు - టిప్పర్ ఢీ కొన్న సంఘటనలో పలువురు గాయపడ్డారు. ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. కొందరు చెన్నై నుండి ఆదోనికి వారులో వెళుతూ వుండగా రాయలచెరువు నుండి బుగ్గ వైపు వస్తున్న టిప్పర్‌ను కారు ఢీ కొందన్నారు. ఈ సంఘటనలో 5 మందికి గాయాలయ్యాయి. కారు డ్రైవర్ బస్సును ఓవర్‌టేక్ చేయబోగా ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీ కొనడంతో ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ఇందులో ఇద్దరు మహిళలు, ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. వీరిని యాడికి ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి అనంతరం అనంతపురంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. గాయపడిన వారిలో శ్రీనివాసులు, జెబిఎస్, జయలక్ష్మి, గోవిందరాజులు, ఉషారాణిలు వున్నట్లు పోలీసులు తెలిపారు.

## నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ నాయకుల సమావేశం



సమావేశంలో పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

**యాడికి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని స్టేట్‌బ్యాంకు సమీపంలో బుధవారం నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఎంఆర్‌పిస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్ వర్గీకరణ గురించి అవగాహన కల్పించారు. నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ నాయకులు ముఖ్యమంత్రితో ప్రత్యేక సమావేశమై అనేక రకాల సంక్షేమ పథకాలు వర్తింపు చేసేలా, అందులో ఫించన్లు, డప్పు కళాకారులకు, చెప్పులు కుట్టే కార్మికులకు ఫించన్లు మంజూరయ్యేలా చేయించుకున్న ఘనత తమదేనన్నారు. ఎస్‌సి వర్గీకరణకు పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందేలా రాష్ట్ర ప్రభుత్వం చేత ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ఈ కార క్రమంలో నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ శివ, రాముడు, పెద్దిరాజు, శివరాముడు, సుంకన్న, నల్లప్ప, నాగార్జున, కుళ్లాయప్ప, రవీంద్ర, నడిపి కుళ్లాయప్ప, రామశేఖర్, సునీల్, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

